ఆంజనేయుడిపై రాముడిగా ప్రసన్నుడు

భక్తాగ్రేసరుడిపై ప్రసన్నం

నెల్లూరు(సాంస్కృతికం), బిట్రగుంట, న్యూస్‌టుడే: బిట్రగుంట ప్రసన్నుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి హనుమంత వాహన సేవ జరిగింది. వేంకటేశ్వర స్వామి రామావతారంలో ఆంజనేయుడిపై కొలువుదీరారు. కొండబిట్రగుంట, పాతబిట్రగుంట వీధుల్లో స్వామివారు విహరించారు. బ్రహ్మోత్సవాల ప్రత్యేకాధికారి శ్రీనివాసులు, ఈవో రాధాకృష్ణ, ఛైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

వెలుగుల రేడుపై రంగడు..

నెల్లూరులో కొలువుదీరిన శ్రీతల్పగిరి రంగనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్వామి వారు సూర్య ప్రభ, రాత్రికి హంస వాహనాలపై అభయమిచ్చారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరెడ్డి, పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

సూర్యప్రభ వాహనంపై రంగనాథస్వామి

ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

డబ్బు.. చెడు అలవాట్ల జబ్బు

పిల్లలకు అడిగినంత పాకెట్ మనీ ● పెద్దల నిర్వాకంతో అడ్డదారులు

ఈనాడు, నెల్లూరు, న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్)

పిల్లలు బడికి వెళ్లమని మారం చేస్తున్నప్పుడు తల్లిదండ్రులు చాక్లెట్‌... బిస్కెట్లో ఆశ చూపుతారు. కొంతమంది పెద్దలు పిల్లల చేతికే డబ్బు ఇచ్చి ఇష్టమైనవి కొనుక్కోమని చెబుతున్నారు. అలా ప్రారంభమైన పాకెట్ మనీ సంస్కృతి ప్రస్తుతం విస్తృతమైంది. చేతి నిండా డబ్బుతో స్నేహితులతో కలిసి జల్సాలకు అలవాటు పడుతున్నారు. మారుతున్న పరిస్థితుల్లో సిగరెట్లు, మద్యం తాగే స్థాయికి కొందరు పిల్లలు చేరారు. నగర వ్యాప్తంగా ఇలాంటి పరిస్థితి ఉంది. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల తీరును పర్యవేక్షించే సమయం పెద్దలకు లేకపోవడం సమస్యను తీవ్రతరం చేస్తోంది.

● నెల్లూరుకు చెందిన ఓ వ్యాపారవేత్త తన కుమార్తెను ప్రముఖ కార్పొరేట్ కళాశాలలో చదివిస్తున్నారు. పాకెట్ మనీగా నెలకు రూ.6 వేలు ఇస్తున్నారు. ఆ డబ్బుతో ఆ అమ్మాయి వారాంతపు రోజుల్లో స్నేహితులతో కలిసి రాత్రి పార్టీలకు వెళ్లడం.. సిగరెట్, మందు తాగడం అలవాటైంది.

● నగరంలోని ఓ ప్రైవేటు సంస్థలో పనిచేసే వ్యక్తి కుమారుడు ఓ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. తనకొచ్చేది తక్కువ జీతమైనా ఖర్చులు తగ్గించుకుని, పాకెట్ మనీ కోసం నెలకు రూ.2వేలు వెచ్చిస్తున్నాడు. ఆ డబ్బుతో కుమారుడు స్నేహితులతో జల్సాలు చేస్తున్నాడు.

● తల్లిదండ్రులు పిల్లలకు పెద్దమొత్తంలో పాకెట్ మనీ ఇవ్వడం ఓ హోదాగా భావిస్తున్నారు. ఎక్కువ మంది ఆ డబ్బు వల్లే చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు.

విచ్చలవిడిగా..

అవసరాలకు మించి ఇస్తున్న డబ్బుతో విద్యార్థులు విచ్చలవిడితనానికి అలవాటు పడుతున్నారు. మొదటిదశలో స్నేహితులతో కలిసి పిజ్జాలు, బర్గర్లు, ఐస్‌క్రీమ్ తదితర చిరుతిళ్లకు అలవాటుపడుతున్నారు. అక్కడి నుంచి బర్త్‌డే పార్టీలు, వీకెండ్‌లు, రెస్టారెంట్లు, బేకరీలు, ఐస్‌క్రీం పార్లర్‌లలో మకాం వేసి పార్టీలు చేసుకుంటున్నారు. అర్ధరాత్రి వరకు అక్కడే ఉండి స్నేహితులతో కాలం గడుపుతున్నారు.

సమయం కేటాయించాల్సిందే: మానసిక నిపుణులు

తీరిక లేని జీవితాల్లో పిల్లలు, పెద్దలకు మధ్య దూరం పెరుగుతోంది. తల్లిదండ్రులు తమ బిడ్డలకు రోజూ కొంత సమయం కేటాయించాలి. విద్యాలయాల నుంచి ఇంటికి వచ్చాక వారి ప్రవర్తన ఎలా ఉందో గమనించాలి. చెడు అలవాట్ల బాట పడుతున్నారని తెలిస్తే.. ప్రేమగా మాట్లాడాలి. కారణాలు తెలుసుకోవాలి. తర్వాత వారిని మార్చేందుకు నిపుణుల సలహాలు తీసుకోండి. అవసరానికి మించి డబ్బు ఇవ్వకూడదు.

అక్రమార్కులకు వంత..
ఆక్రమణలే అంతా!

రూ.రెండు కోట్ల విలువైన ప్రభుత్వ స్థలం విక్రయం

న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

తోటపల్లిగూడూరు మండలం వరిగొండ-2 పరిధిలో 1.90 ఎకరాల స్థలంలో గతంలో ఓ వ్యక్తి లేఅవుట్ వేశారు. నిబంధనల ప్రకారం ప్రజా అవసరాల నిమిత్తం పది శాతం అంటే 19 సెంట్లు 2018లో లేఅవుట్ యజమాని పంచాయతీకి రిజిస్టరు చేశారు. 19 సెంట్లు దాదాపు రూ.2 కోట్లు విలువజేసే స్థలంపై అక్రమార్కుల కన్ను పడింది. 2023లో నెల్లూరుకు చెందిన ఇద్దరు ముత్తుకూరుకు చెందిన వ్యక్తికి వేరే సర్వే నంబర్లు ఉపయోగించి అమ్మి ముత్తుకూరు సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో రిజిస్టరు చేశారు. భూ రికార్డుల్లో యజమాని పేరు, విస్తీర్ణం, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో రికార్డులను సరిపోల్చుకుని సక్రమంగా ఉంటేనే రిజిస్ట్రేషన్ చేస్తారు. ఇక్కడ నిబంధనలు పాటించిన దాఖలాలు లేవు. పంచాయతీకి రిజిస్టరైన భూమిని రెండో సారి చేయడంపై రిజిస్ట్రేషన్ కార్యాలయ అధికారుల పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై కలెక్టర్, డీపీవో, జిల్లా రిజిస్ట్రారుకు ఫిర్యాదులు వెళ్లాయి.

మండలంలో రాజకీయ నాయకుల అండతో ఆక్రమణల దందా సాగుతోంది. ప్రభుత్వ ఆస్తులు కాపాడాల్సిన అధికారులు అక్రమార్కులకే వంత పాడుతున్నారు. పంచాయతీకి రిజిస్టరైన రూ.రెండు కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని అమ్మి రిజిస్ట్రేషన్ కూడా చేసేశారు. ఇదంతా తెలిసినా అధికారులు పరిశీలన పేరుతో కాలయాపన చేస్తున్నారు.

వరిగొండలో అమ్మిన పంచాయతీ స్థలం

అధికారుల పాత్ర ఎంత ?

ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకుల పంచన చేరుతున్న కబ్జాదారులు అక్రమ దందా జోలికి రాకుండా ఉండేందుకు నాయకులకు ముడుపులు ఇస్తున్నట్లు స్థానికులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. నాయకుల ఒత్తిడితో అధికారులు సహకరిస్తున్నారు. విచారణ పేరులో ఉన్నతాధికారులను మభ్యపెడుతున్నారన్న విమర్శలు ఉన్నాయి.

ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తాం

పంచాయతీ స్థలం అక్రమంగా విక్రయించడం వాస్తవమే. గతంలోనే పంచాయతీకి రిజిస్ట్రేషన్ జరిగింది. వివరాలు సేకరించాం. జిల్లా పంచాయతీ అధికారికి నివేదిక సమర్పిస్తాం. సర్వేనంబరు బ్లాక్‌లో పెట్టాలని సబ్ రిజిస్ట్రారుకు లేఖ రాస్తాం. – లక్ష్మీనరసయ్య, డిప్యూటీ ఎంపీడీవో

సంగం.. లీకేజీల సంకటం

న్యూస్‌టుడే, సంగం

‘ఈ ఏడాది వర్షాభావాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రతి నీటి బొట్టును వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలి’ అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రెండు రోజుల కిందట సూచించారు. అయితే సంగం బ్యారేజీలో సమృద్ధిగా నీరున్నా.. గేట్ల అడుగు భాగం నుంచి వృథాగా వెళుతోంది. దానికి అడ్డుకట్ట వేస్తే ఖరీఫ్ సీజన్‌లో సాగునీటి సమస్యలు తలెత్తవు.

సులభంగా వెళ్లేలా.. పెన్నానదిలో 7.5 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చినా 1195 మీటర్ల పొడవైన సంగం బ్యారేజీ ద్వారా సులభంగా దిగువకు వెళ్లేందుకు 85 తూములున్నాయి. వాటిలో 79 ఒక విధంగా, కుడి, ఎడమ వైపు చివరి భాగంలో మూడేసి వంతున ఆరు ఏటి తూములు ప్రత్యేకంగా ఉన్నాయి. 79 తూముల్లో 12.3 , ఏటి తూముల్లో 12.3.8 మీటర్ల కొలతలున్న ఇనుప గేట్లు న్నాయి. 79 గేట్లు 12.5, ఆరు మాత్రం 18.5 టన్నుల బరువుతో ఉండగా, విద్యుత్ శక్తితో నియంత్రిస్తున్నారు.

● సమస్యపై తెలుగుగంగ ఈఈ అనిల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ గేట్లకు మరమ్మతులు చేయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

వృథాగా నీరు

2022లో బ్యారేజీని ప్రారంభించేందుకు హడావుడిగా గేట్లను ఏర్పాటు చేసి, కీలకమైన రబ్బరు సీళ్లను సక్రమంగా అమర్చలేదు. గ్రీజు పెట్టడం, ఆయిల్ వేయడంలో నిర్లక్ష్యం జరిగింది. ఒక్కసారి కూడా వాటిని పూర్తిస్థాయిలో నిర్వహించలేదు. ఫలితంగా ప్రస్తుతం వాటిని మూసివేసినా అడుగు నుంచి నీరు వెళుతోంది. వెంటనే లీకేజీలకు అడ్డుకట్ట వేయాలని రైతులు కోరుతున్నారు.

గేటు అడుగు నుంచి వృథాగా పోతున్న నీరు

జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరిద్దాం

నెల్లూరు (లీగల్, నవాబుపేట): మార్చి 14న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారానికి అధికారులు సహాయ సహకారాలు అందించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ కోరారు. జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ, కేసుల పరిష్కారంపై ఆయన ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలోని వివిధ శాఖల విభాగాల అధికారులతో నగరంలోని జిల్లా కోర్టు హాల్లో శనివారం సమావేశం జరిగింది. డీఆర్వో విజయకుమార్, అడిషనల్ ఎస్పీ సౌజన్య, నగర ఏఎస్పీ దీక్ష, కార్పొరేషన్ ఉప కమిషనర్ చెన్నుడు, డీఎంహెచ్‌వో సుజాత తదితరులు పాల్గొన్నారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి కె.వాణి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్

నిర్బంధించి.. దోపిడీ

20 సవర్ల బంగారం, రూ.3 లక్షల నగదు అపహరణ

నెల్లూరు (నేర విభాగం) : దొంగలు బరితెగించారు. నెల్లూరు నగరంలో మహిళను నిర్బంధించి ఇంట్లో ఉన్న సొమ్మంతా దోచుకెళ్లారు. ఈఘటన నగరంలో సంచలనం సృష్టించింది. చిన్నబజారు పోలీసుల కథనం మేరకు.. నగరంలోని వీఆర్సీ సెంటరులో ఉంటున్న నాగరత్న ముత్తుకూరు బస్టాండు సమీపంలో టిఫిన్ దుకాణం పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. వివాహం కాలేదు. ఒంటరిగా ఉంటున్నారు. ఇద్దరు గుర్తుతెలియని దుండగులు శనివారం తెల్లవారు జామున రెండు గంటలకు ఇంటి వెనుక ఉన్న తలుపును పగులగొట్టి లోనికి ప్రవేశించారు. అలికిడి రావడంతో నాగరత్న మేలుకోగా.. అరిచావంటే చంపేస్తామని బెదిరించారు. ముఖాలకు ముసుగులు ధరించి ఉన్న ఇద్దరు వ్యక్తులు ఆమె రెండు చేతులు కట్టేసి.. అరవకుండా నోరు మూసి కుర్చీకి కట్టేశారు. ఇంట్లో ఉన్న రూ.3 లక్షల నగదు, రెండు బంగారు సరుడులు, నాలుగు గాజులు, లాకెట్ తదితర 20 సవర్ల బంగారు ఆభరణాలు దోచుకెళ్లారు. అరగంట తర్వాత అతి కష్టంతో కట్లు తెంచుకొని బయటకు వచ్చి పోలీసులకు సమాచారం అందించారు. చిన్నబజారు ఇన్‌స్పెక్టర్ చిట్టెం కోటేశ్వరరావు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీం వేలిముద్రలు సేకరించింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

స్కానింగ్ కేంద్రాల రెన్యువల్‌లో నిర్లక్ష్యం
నోటీసులు జారీ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) : స్కానింగ్ కేంద్రాల రెన్యువల్‌లో నిర్లక్ష్యం వహిస్తున్న పలు సీహెచ్‌సీలు, ఓ ప్రైవేటు స్కానింగ్ సెంటర్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేయాలని నిర్ణయించారు. నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌వో సుజాత అధ్యక్షతన శనివారం జిల్లాస్థాయి సలహా సంఘ సమావేశం జరిగింది. వెంకటాచలం, ఉదయగిరి సీహెచ్‌సీలు, మార్పు చేయడంలో నిర్లక్ష్యంగా ఉన్న పొదలకూరు సీహెచ్‌సీ వైద్యాధికారులు, రిజిస్ట్రేషన్‌లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కావలిలోని ఫోకస్ డయాగ్నొస్టిక్ సెంటర్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేయాలని గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం జిల్లా స్థాయి సలహా సంఘ సమావేశం తీర్మానించింది.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

CO- SAM (సర్కిల్ అసెట్ మేనేజ్‌మెంట్) (డి.నెం.9-35, [illegible], విజయవాడ-520007), మొబైల్ నెం :6362844637 ఈ-మెయిల్ : cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) r/w 9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

[illegible]

ఇ-వేలం తేది, సమయం : 17-03-2026
ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 17.03.2026, మధ్యాహ్నం గం॥ 03.00 ల లోపు బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

1) రుణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : మెస్సర్స్ పద్మావతి జ్యూయలర్ (ఖాతా నెం. : 9945008700000158 & 9945002100000523)

ప్రొప్రయిటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీమతి [illegible], 2) [illegible], 3) [illegible], 4) [illegible], నెల్లూరు-524003

బ్రాంచ్ ఆఫీస్ : [illegible], నెల్లూరు-(994500) డిమాండ్ నోటీసు తేది. : 22-04-2021

బకాయి : తేది.31-12-2025 నాటికి బకాయి రూ.28,97,329.83 పై. + తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు.

స్వాధీనపు తేది : 26-08-2021 స్వాధీనపు స్వభావం : [illegible]

తనఖా చేసిన సెక్యూరిటీ / ఆస్తి వివరాలు / యజమాను(లు) పేరు (తనఖా చేసిన ఆస్తి(లు)) : డాక్యుమెంట్ నెం.2358/2010, తేది: 31.08.2010 ప్రకారం [illegible] ... సర్వే నంబర్ 1570/1లో గల మొత్తం 1.09 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 132 అంకణములు లేదా 1056 చదరపు గజాల స్థలం [illegible]

రిజర్వు ధర : రూ.8,60,000/- ధరావత్తు : రూ.86,000/-

ఇ-వేలం నియమ నిబంధనలు :

1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2) అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" నిర్వహించబడుతాయి.
3) [illegible]
4) అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://baanknet.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.17-03-2026, ఉదయము గం.11-00 ల నుండి సాయంత్రం గం.4-00 ల వరకు నిర్వహించబడును.
5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://baanknet.com & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 27-02-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

సుందరం.. భక్తుల పరవశం

కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం కొండ దిగువన ఈశాన్యంలో రూ.25 కోట్లతో చేపట్టిన పుష్కరిణి సుందరీకరణ పనులు పూర్తయ్యాయి. దీని మధ్యలో నిర్మించిన నీరాల మండపం, దక్షిణం కోనేరు ఒడ్డున స్నపన మండపాలపై ఆదివారం దాతలు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు కలశ ప్రతిష్ఠ చేపట్టనున్నారు. – న్యూస్‌టుడే, బిట్రగుంట

విద్యార్థులు ఇద్దరు.. ఉపాధ్యాయులు ఒకరు

సంగంలోని నిమ్మతోపు ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు చిన్నారులే ఉండగా ఉపాధ్యాయుడు వారికి చదువులు చెబుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో ఇక్కడ తొమ్మిది మంది విద్యార్థులుండేవారు. వారిలో మూడు నుంచి ఐదు తరగతులు చదివే ఏడుగురిని సంగంలోని ఆదర్శ పాఠశాలకు కేటాయించారు. ప్రస్తుతం రెండో తరగతిలో ఇద్దరే మిగిలారు. – న్యూస్‌టుడే, సంగం

చిరు వ్యాపారుల పెన్నిధి.. పీఎం స్వనిధి

న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ) : నెల్లూరు నగరంతో పాటు ఆత్మకూరు, కావలి, బుచ్చిరెడ్డిపాలెం, గూడూరు పట్టణాల్లోని వీధి వ్యాపారులకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మ నిర్భర్ నిధి(పీఎం స్వనిధి) పథకం ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తోంది. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా జిల్లాలో లబ్ధిదారులను ఎంపిక చేసి రుణాలు అందిస్తున్నారు. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహిస్తున్నారు. 2025-26 వరకు స్వనిధి 1.0 కింద మూడు విడతల్లో 27,222 మందికి రూ.38.14 కోట్ల రుణాలు మంజూరు చేశారు. వీధి వ్యాపారులు రుణాలు అందుకుని, ఆర్థిక స్వావలంబన దిశగా పయనిస్తున్నారు. గత ఏడాది అక్టోబరు నుంచి పీఎం స్వనిధి 2.0 అమలు చేస్తున్నారు. మొదటి విడత రూ.15వేలు, రెండోసారి రూ.25వేలు, మూడో విడతగా రూ.50వేలు రుణాన్ని అందిస్తున్నారు. సకాలంలో తిరిగి చెల్లిస్తే 7 శాతం రాయితీని ప్రభుత్వం చెల్లిస్తోంది.

రుణంతో అరటిపండ్ల వ్యాపారం

● నెల్లూరు నగరానికి చెందిన సుదర్శమ్మ పీఎం స్వనిధి నుంచి రూ.25వేల రుణం తీసుకున్నారు. ఆమె తోపుడు బండిపై కూరగాయలు అమ్ముతూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నారు.

● ఈమే కాదు.. ఇలాంటివారు వేలాది మంది రుణం తీసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారు.

జిల్లాలో వివరాలు ఇలా..

విడత	లబ్ధిదారులు	రుణం (రూ.కోట్లలో)
మొదటి	19,000	19
రెండు	7,321	14.64
మూడు	901	4.50

రుణ పరిమితి రూ.50వేలకు పెంపు

పీఎం స్వనిధి ద్వారా విరివిగా రుణాలు అందిస్తున్నారు. క్రమం తప్పకుండా చెల్లించే వారికే అవకాశం కల్పిస్తున్నారు. మొదట ఇచ్చే రూ.15 వేలు సక్రమంగా చెల్లిస్తే రెండోసారి రూ.25వేలు అందిస్తారు. రెండో విడత సక్రమంగా చెల్లించిన వారికి క్రెడిట్ కార్డులు అందజేస్తున్నారు. ఈ కార్డు ఉంటే రూ.30వేల వరకు రుణం సులభంగా పొందొచ్చు. దీంతో పాటు నిర్దిష్టంగా డిజిటల్ లావాదేవీలు జరిపే వారికి ఏడాదికి రూ.1200 క్యాష్ బ్యాక్ లభిస్తుంది. అవకాశాన్ని అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని మెప్మా పీడీ లీలారాణి తెలిపారు.

మేలుకోకుంటే.. ముప్పే

● కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని టపాసుల తయారీ కేంద్రంలో అగ్ని ప్రమాదం జరిగి 21 మంది మృతి చెందారు. పలువురు గాయపడ్డారు.

● నెల్లూరుగ్రామీణంలోని ఓ టపాసుల గోదాములో గతంలో జరిగిన అగ్ని ప్రమాదంలో వాచ్‌మెన్‌గా ఉన్న ఓ వృద్ధుడు సజీవ దహనమయ్యారు. గోదాముకు అగ్నిమాపక శాఖ అనుమతి లేదు. మంటలు వ్యాపిస్తే ఆర్పేందుకు పరికరాలు లేవు.

కాకినాడ ఘటనతో అప్రమత్తత అవసరం

న్యూస్‌టుడే, నెల్లూరు (నేర విభాగం)

జిల్లాలో ఏడు తయారీ కేంద్రాలు ఉండగా, మరో రెండు అనధికారికంగా నడుస్తున్నట్లు సమాచారం. వీటిపై ఏటా జిల్లా అగ్నిమాపక అధికారులు తనిఖీలు చేసి నోటీసులు జారీ చేస్తున్నా.. చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఎక్కడైనా.. ఏదైనా సంఘటన జరిగితే తప్పా.. అగ్నిమాపక శాఖ అధికారులు తనిఖీలు విస్మరిస్తున్నారు. ఏయే గోదాములకు అనుమతులు ఉన్నాయి? తయారీ కేంద్రాల్లో నిబంధనలు పాటిస్తున్నారా? తదితరాలు పరిశీలించాల్సి ఉంది. జిల్లాలో అలాంటివి చేయడం లేదు.

ప్రత్యామ్నాయ చర్యలేవీ..?

జిల్లాలో ఉన్న టపాసుల గోదాముల్లో నిల్వలతో పాటు తయారీ కేంద్రాల్లో నల్ల మందు ఉంటుంది. కేవలం దీపావళి పండగకే కాకుండా ఇతర పండగలు, శుభకార్యాల్లోనూ వీటి విక్రయాలు జరుగుతుంటాయి. భద్రతా ప్రమాణాలు ఎక్కడా పాటించడం లేదు. గోదాములు, తయారీ కేంద్రాల్లో ఉండాల్సిన కనీస పరికరాలు ఉండటం లేదు. నిబంధనల ప్రకారం ప్రతి గోదాములో స్ప్రింక్లర్లు ఉండాలి. అగ్గి రేగితే వెంటనే ఆర్పేలా ఏర్పాటు చేయాలి. నీటి పంపు సెట్లు ఎప్పటికప్పుడు మార్చుతుండాలి. ఇవెక్కడా అమలు కావడం లేదు. బకెట్‌లో ఇసుక కూడా కనపడటం లేదు. నామమాత్రపు పంపు సెట్లు ఏర్పాటు చేసి చేతులు దులుపుకొంటున్నారు. ఒక్కో గోదాముకు నిల్వ సామర్థ్యం కంటే రెట్టింపు నిల్వలు ఉంచుతున్నారు.

జిల్లాలో టపాసుల గోదాములు ఇలా

నెల్లూరు, నెల్లూరుగ్రామీణంలో 8, బుచ్చి, సర్వేపల్లి, వింజమూరు, కావలి, ఆత్మకూరు, ఉదయగిరిలో ఒక్కొక్కటి ఉండగా.. తయారీ కేంద్రాలు నెల్లూరు, కావలి, ఆత్మకూరు, ఉదయగిరి ప్రాంతాల్లో ఉన్నాయి.

స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం

సోమవారం నుంచి టపాసుల తయారీ కేంద్రాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం. అనుమతులపై ఆరా తీసి వెంటనే రెన్యువల్ చేసుకునేలా సూచిస్తాం.
– వాకా శ్రీనివాసులు రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి

(c) eenadu

Scanned with OKEN Scanner